మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

రైతులు మట్టి ఆరోగ్య కార్డులు పొందాలి

నేల ఆరోగ్యంపై, ఎరువుల వాడకంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి : వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

రైతు వారోత్సవాలలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి రూరల్, మే4, ప్రభాతవార్త: రైతులు భూమి యొక్క మట్టి నమూనాల పరీక్షలు చేయించుకుని మట్టి ఆరోగ్య కార్డును పొందాలని అన్నారు. సోమవారం వనపర్తి మండల పరిధిలోని చిమనగుంటపల్లి క్లస్టర్ అంకురు గ్రామం పరిధిలోని రైతు వేదికలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నేల సంరక్షణ, ఎరువుల వాడకం తదితరాంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులు నేల ఆరోగ్యంపై, సమతుల ఎరువుల వాడకం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. తరచుగా మట్టి పరీక్షలు చేయించుకుని నేల ఆరోగ్యాన్ని ఆధారంగా ఎరువుల వాడకం కొనసాగించడం ఎంతో కీలకమని తెలిపారు. తమ భూమి యొక్క మట్టి నమూనాల పరీక్షలు చేయించుకుని రైతులు మట్టి ఆరోగ్య కార్డును పొందాలని తెలియ జేశారు. యూరియా అధికంగా వాడకం వల్ల భూమి ఆరోగ్యానికి చాలా అనర్థాలు, ముప్పు పరిణమిస్తాయని పేర్కొన్నారు. భూమిపై పంటల కోసం ఎరువుల వాడకం కోసం హెల్త్ కార్డు అనేది చాలా ముఖ్యమని తెలియజేశారు. ప్రస్తుతం గ్రామంలో ఐదు మంది రైతులకు మట్టి నమూనాల పరీక్షల అనంతరం భూమి ఆరోగ్య కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని, మిగతా రైతులు కూడా త్వరలోనే భూమి ఆరోగ్య కార్డులను పొందాలని తెలియజేశారు. ఈ భూమి ఆరోగ్య కార్డులను వినియోగించుకుని రైతులు నేలను కాపాడుకునే ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు రైతులకు భూమి ఆరోగ్య కార్డులను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, మార్కెటింగ్ శాఖ డిడి ప్రసాదరావు, మార్కెటింగ్ డిఎం స్వరణ్ సింగ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, సర్పంచులు, రైతులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ స్థాయి ప్రజావాణిని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

- ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించాలన్నదే లక్ష్యం
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 4, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే ఉద్దేశ్యంతో సోమవారం మహబూబ్‌నగర్ పట్టణం రెవెన్యూడివిజన్ కార్యాలయం (ఆర్‌డిఓ)లో డివిజన్ స్థాయి ప్రజా వాణిని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన మేరకు ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించే లక్ష్యంతో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు,ఆర్‌డిఓ కార్యాలయం లో డివిజన్ స్థాయి ప్రజావాణిని నిర్వహించి ప్రజల సమస్యలకు సంబంధించిన ఆర్జీలను స్వీకరి స్తామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.ప్రజలు వారి సమస్యల పరిష్కారం కొరకు దూరంగా ఉండే కలెక్టర్ కార్యాలయానికి పోనవసరం లేదని, ఇప్పటి నుండి వారి సమస్యలకు సంబంధించిన దరఖాస్తు లను స్థానికంగా ఉండే ఆర్‌డిఓ కార్యాలయంలో నిర్వహించే డివిజన్ స్థాయి ప్రజావాణిలో కూడా సమర్పించ వచ్చనిఅన్నారు. ఆర్‌డిఓకార్యాలయంలో నిర్వహించే డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై అర్జీలను స్వీకరించి ప్రజల యొక్క సమస్యలను నిర్ణీత సమయంలో తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.డివిజన్ స్థాయి ప్రజావాణికి వచ్చేఅర్జీదారులకు ఎటువంటి ఇబ్బందు లు లేకుండాతాగునీరు, నీడ, కూర్చునేందుకు కుర్చీలు,మొదలగు మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ నవీన్, మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ ఘన్సి రాం, మున్సిపల్ శాఖ, విద్య శాఖ, వైద్య శాఖ, తదితర శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

ఆర్డీఓ కార్యాలయంలో డివిజన్ స్థాయి ప్రజావాణిని ప్రారంభించి మాట్లాడుతున్న కలెక్టర్ ఖుష్బూ గుప్తా

కొనుగోలు కేంద్రాల్లో
గన్నీ బస్తాలు అందుబాటులో ఉంచాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక

నారాయణపేట, మే4 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా వ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్నీ బస్తాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. సోమ వారం మరికల్ మండలం తీలేర్ వరికొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా కేంద్రానికి ఇప్పటివరకు ఎంత మంది రైతులు ధాన్యం తీసుకువచ్చారు, ఎన్ని బస్తాలు,ఎన్ని క్వింటాళ్ల కొనుగోలు చేశారు అనే వివరా లను సీఈఓను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది రైతులు గన్నీ బస్తాలు సరిపడా ఇవ్వడంలేదని,కేంద్రంలో మరిన్ని బస్తాలు ఉంచాలని కోరగా, కలెక్టర్ సానుకూలంగాస్పందించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పు డు మిల్లులకు తరలించాలని ఆమె సూచించారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందునకొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా టార్పాలిన్‌లు అందు బాటులో ఉంచాలని ఆదేశించారు.అయితే ఇప్పటివరకు అధికారులు టార్పాలిన్ లు ఇవ్వలేదని,తామే ఇంటినుంచి తీసుకువచ్చి ధాన్యంపై కప్పుతు న్నామని రైతులు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్, కేంద్రాలకు తగినంత టార్పాలిన్‌లు వెంటనే అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

గొప్పలకు పోయి అప్పులు చేయొద్దు

- ఇసుక కొరతను తీరుస్తా.. అర్హులందరికీ ఇళ్లు ఇస్తాం
- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన మంత్రి

ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి

చిన్నంబావి, మే 4 ప్రభాతవార్త : రాష్ట్రంలో అర్హులైన లబ్ధిదారులు నిర్మించుకునే ఇందిరమ్మ గృహాలను కేటాయించిన బడ్జెట్ లోనే పూర్తి చేయాలని, గొప్పగా ఇల్లు నిర్మించుకోవాలని గొప్పలకు పోయి అప్పులు చేయొద్దు అని రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం చిన్నంబావి మండలం కోప్పునూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహప్రవేశ ప్రారంభోత్సవ వేడుకల కు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. మంత్రి జూపల్లి కృష్ణారావుకి బ్యాండ్ భజంత్రీలతో పెద్ద ఎత్తు న స్వాగతం పలికి గ్రామ సర్పంచ్ ,వార్డు మెంబర్లు, మండల మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మంగళ హారతులు పట్టి మంత్రికి ఘన స్వాగతం పలికారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన ముగ్గురి గృహప్రవే శాలలో పాల్గొన్నారు.బడికెల జయమ్మ, సాజిదా బేగం, ఆసియా బేగంల ఇందిరమ్మ ఇండ్లను రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. అనవసరంగా ఎక్కువ ఖర్చు చేసి ఇల్లు కట్టుకొని అప్పుల పాలు కావద్దని, ఉన్న దాంట్లోనే సర్దుకుని కట్టుకోవాలని సూచించారు. మండలంలో ఇందిరమ్మ గృహాలకు ఇసుక కొరత ఉందని లబ్ధిదారులు గుర్తు చేయగా,జటాప్రోలు, గోపాలపూర్,కొండూరు వాగుల నుండి ఇసుక సరఫరాకు అధికారులతో మాట్లాడు తానని తెలియజేశారు. నూతన ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు మాట్లాడుతూ జీవితంలో తాము ఇండ్లు కట్టుకుంటామా?అనే ప్రశ్నతో ఇండ్లు వస్తాయన్న నమ్మకం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మాకు ఇండ్లు ఇచ్చిఆదుకొని స్వయంగా మంత్రిగారి గృహ ప్రారంభో త్సవానికి హాజరై మాకు అండగా ఉన్నందుకు జీవి తాంతం రుణపడి ఉంటామనిఅన్నారు.ప్రతి గ్రామం లో అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇస్తామని మంత్రి జూపల్లి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, మాజీ సర్పంచ్ జంగ బీమపల్లి యాదవ్,వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులుశ్రీలతరెడ్డి, రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్, తేజ రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, ప్రధానకార్యదర్శిపానుగంటి నరసింహ, ఉపాధ్యక్షులు సుధాకర్ నాయుడు, జ్యోతి గౌడు, ప్రభంజన్ గౌడ్, బాలు యాదవ్, పి.శ్రీనివాసులు, మద్దిలెట్టి, కాశన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు శ్రద్ధగా విని..
పరిష్కారానికి ఆదేశించి..

ప్రజావాణిలో వినతులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డి. జానకీ

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ డి. జానకీ

మహబూబ్‌నగర్ క్రైమ్, మే4, ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను జిల్లా ఎస్పీ డి.జానకి నేరుగా స్వీకరించి శ్రద్ధగా విన్నారు. ప్రజలు తమ సమస్య లను వివరిస్తుండగా, వాటిని విని పరిశీలించిన ఎస్పీ సంబంధిత అధికారు లతో వెంటనే ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదును ప్రాముఖ్యతతో తీసుకుంటూ, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని అధికారు లకు సూచించారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ,వారి సమ స్యల పరిష్కారమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ ప్రజావాణి అనేది ప్రజల సమస్యలను వినడానికి మాత్రమే కాదు, వాటికి తక్షణ పరిష్కారం చూపడానికి ఉన్న బాధ్యతాయుత వేదిక. ప్రతి ఫిర్యాదు వెనుక ఒక కుటుంబం,ఒక నమ్మకం ఉంటుంది.ఆ నమ్మకాన్ని నిలబెట్టడం పోలీసుల కర్తవ్యంగా భావిస్తున్నాము."అని పేర్కొన్నారు.

బిజెపి సంబరాలు

- బెంగాల్ విజయం దేశానికి దిక్సూచి లాంటిది
- బిజెపి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ తెలంగాణ చౌరస్తాలో బిజెపి నాయకుల సంబరాలు

మహబూబ్‌నగర్/ జడ్చర్ల, మే4 ప్రభాతవార్త: ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితా ల్లో భారతీయ జనతా పార్టీ అస్సాం పుదుచ్చేరితోపాటు పశ్చిమబెంగాల్లో విజయం సాధించడం దేశానికే దిక్సూచి లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్‌రెడ్డి కొనియాడారు. సోమవారం మూడు రాష్ట్రాల్లో విజయం సాధించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయం నుంచి జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వరకుభారీగా డోలుచప్పుళ్లతో ర్యాలీ నిర్వ హించి తెలంగాణ చౌరస్తాలో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు.అంతకుముందు ఎంపీ,బిజెపి జాతీయ ఉపాధ్య క్షురాలు డికె అరుణమ్మ పుట్టినరోజు సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అచ్చు గట్ల అంజయ్య నాయకులు పవన్ కుమార్ రెడ్డి, - మిగతా4లో..

నేను రైతు బిడ్డనే..

- రైతన్నకు కష్టాన్ని రానివ్వను
- నేలను ఆరోగ్యంగా ఉంచుదాం
- దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

చిన్న చింతకుంట, మే4 ప్రభాతవార్త : రైతు కుటుంబం నుంచి వచ్చిన తాను రైతు బిడ్డననీ.. రైతన్నకు ఎలాంటి కష్టాన్ని రానివ్వనని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమ వారం ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా వడ్డేమాన్ లో ఏర్పాటు చేసిన రైతు వారోత్సవాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని ఆయన భరోసానిచ్చారు. రైతన్నకు రైతు భరోసా, రైతు బీమా, ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ అందిస్తూ వారి సంక్షేమానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ముందస్తుగా వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతు పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తూ ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు వస్తే అధికారులు దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వం రైతుల పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ ప్రభుత్వం పండించిన ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. రైతులు తమ వ్యవసాయ సాగు పై వ్యవసాయ అధికారులు,శాస్త్రవేత్తల సూచనలను పాటించి సాగు చేయాలని ఆయన సూచించారు. నేల ఆరోగ్యంగా ఉన్నప్పుడే పంట అధిక దిగుబడి సాధించవచ్చని నేల స్వభావాన్ని బట్టి పంటలు సాగు చేసుకో వాలన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన నూతన వంగడాలను రైతన్న లు తమ పొలాలలో సాగు చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత రైతులు హెచ్‌టీ బీటీ పత్తి విత్తనాలను వాడరాదని జిల్లా వ్యవసాయ అధికారి బి వెంకటేష్ రైతులకు సూచించారు. పంటల్లో యూరియా వాడకాన్ని తగ్గించాలని, విత్తనాలు, ఎరువులు కొనుగోళ్ల సమయం లో తప్పక రసీదులను తీసుకోవాలని ఆయన సూచించారు. పంటల మార్పిడి జీవన ఎరువులు వాడాలని భూసార పరీక్షను ప్రతి రైతు చేయించు కోవాలన్నారు. మార్కెట్ కనుగుణంగా సన్నగింజ రకాలను సాగు చేసుకో వాలని ఆయన సూచించారు. తెలంగాణ సోనా (సన్నరకం) దొడ్డు రకాలైన పంగడాలను సాగు చేసుకుని అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. అవసరం మేరకు రసాయనాలను వినియోగించి ప్రకృతిని, నేలతల్లిని రక్షి ంచాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా. అర్చన తెలిపారు. పంటల్లో సేంద్రీయ పద్ధతులను పాటించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఆస్వాదించాలని ఆమె సూచించారు.రైతులు మట్టి నమూనాలను చేయించుకోని తద్వారా మట్టిలో తగ్గిన పోషకాలను లభించే వ్యవసాయ పద్ధతులను పాటించాలని డా.కళ్యాణి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేష్ కన్నా, ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు, గ్రామ సర్పంచ్ ఈశ్వర్ సింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ఎండిఅమీర్, వ్యవసాయ విస్తరణ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులు వాడుదాం..

- నేలను సారవంతం చేద్దాం!
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ, మే 4 ప్రభాతవార్త: భవిష్యత్తు తరాలకు సారవంతమైన నేలను అందించాలంటే సేంద్రియ ఎరువులు తప్పనిసరి అని, అట్టి ఎరువులతో పండించిన పంటలు మనకు ఎంతో ఆరోగ్యానిస్తాయని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రం లోని రైతు వేదిక వద్ద సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా రైతు వారోత్సవాల కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. అంతకుముందు మండల కేంద్రం లోని సింగిల్ విండో కార్యాలయం వద్ద వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతు వేదిక వద్ద ఎమ్మెల్యే మాట్లా డుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతన్న సంక్షేమం కోసం ఆహార్నిలు కృషి చేస్తున్నారన్నారు. రైతులు తమ తమ పంట పొలాలను భూసార పరీక్షలు నిర్వహించాలని, అలా నిర్వహిస్తేనే ఏ భూమిలో ఏపంటలు పండించాలో తెలుస్తుందని, కమర్షియల్ పంట లు పండించినట్లయితే రైతులు ఆర్థికంగా ఎదగవచ్చునన్నారు. కార్య క్రమంలో వ్యవసాయ ఇంచార్జ్ ఏడీ మంజుల, శాస్త్రవేత్త ప్రత్యూష, గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, డీసీసీ ఉపాధ్య క్షులు యెన్నం భూపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ యాదవ్ కిసాన్ సెల్, అధ్యక్షులు పర్వత్ రెడ్డి, దిశా కమిటీ సభ్యులు మోతిలాల్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షులు హరికిషన్ నాయక్, జక్కుల చిన్న జంగయ్యయాదవ్, శంకర్‌నాయక్, సర్పంచులు ప్రసాద్ గౌడ్, గాన్యనాయక్, లక్ష్మణస్వామి, ఉప సర్పంచ్ శ్రీను ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కేశమల్ల కృష్ణ, రాజశేఖర్, వై.కృష్ణారెడ్డి, రషీద్, పుల్లయ్య, పురుషోత్తంచారి, వెంకటేష్, ఏఈఓ లు వివిధ గ్రామాల రైతులు ప్రజలు తదితరులు ఉన్నారు.

పదవులు కాదు.. ప్రజా సేవే ముఖ్యం

మున్సిపల్ కార్యాలయం సందర్శిస్తున్న మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి

- పదవీ కాలం పూర్తైనా నిత్యం ప్రజల్లో ఉండండి
- ప్రజా సమస్యలపై పోరాడండి
- జడ్చర్ల మున్సిపాలిటీ మొట్టమొదటి పాలకవర్గం పదవీ కాలం ముగుస్తున్న సందర్భంగా ప్రత్యేక అభినందనలు
- నూతన మున్సిపల్ కార్యాలయం సందర్శించిన మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి

జడ్చర్ల, మే4, ప్రభాతవార్త: పదవులు శాశ్వ తం కాదని ప్రజా సేవే ముఖ్యమని మాజీ మంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ మొదటి పాలకవర్గం పదవీ కాలం ఎల్లుండితో ముగు స్తున్న సందర్భంగా నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయాన్ని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి సందర్శించారు. కార్యాలయ మంతా కలియతిరిగి పరిశీలించారు. ప్రత్యేక చొరవ తీసుకొని కార్యాలయ డిజైన్ రూపొం దించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మున్సిపాలిటీ మొదటి పాలకవర్గం పదవీ కాలం పూర్తి చేసుకుంటున్న కౌన్సిలర్లను ప్రత్యేకంగా అభినందించారు. ఐదేళ్ల పాటు జడ్చర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. పదవీ లేకపోయినప్పటికీ నిత్యం ప్రజల్లో ఉండాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచిం చారు. పదవీ ఉన్నా లేకపోయినా ప్రజలకు చేసిన సేవ ఎప్పటికీ గుర్తుండి పోతుంద న్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సారిక రామ్మోహన్, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, జ్యోతి, శ్రీశైలమ్మ, ఉమా శంకర్ గౌడ్, నంద కిషోర్, దేవా, దేశవాళీ సతీష్, ఆలూరి శశికిరణ్, లత, నవనీత, చైతన్య, జడ్పీమాజీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, పిట్టల మురళి, శ్రీకాంత్, ఇంతి యాజ్ ఖాన్, కరాటే శ్రీను, పర్వత్ రెడ్డి, దానిష్, కేవీఆర్, కొండల్, శంకర్ నాయక్, పెద్ది వెంకటేష్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లుల యజమానుల గుప్పిట్లో కొనుగోలు కేంద్రాలు

- రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని సిపిఎం, సిఐటియు ఆరోపణలు

కొనుగోలు కేంద్రంలో ధాన్యం వద్ద రైతుల పడిగాపులు

ప్రజాసేవే మా ధ్యేయం
ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారం

● ప్రజావాణిలో అదనపు ఎస్పీ రాజేష్ మీనా ● ప్రజావాణిలో 07 ఫిర్యాదుల స్వీకరణ

ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు ఎస్పీ రాజేష్ మీనా

వనపర్తి, మే 4, ప్రభాతవార్త: ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, వనపర్తి జిల్లా పోలీసుకార్యాలయంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 07 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను నేరుగా వనపర్తి అదనపు ఎస్పీ రాజేష్ మీనాకు వివరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా విని, వాటికి తక్షణ పరిష్కారం చూపడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేసే వేదికగా నిలుస్తోందన్నారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును సున్నితంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో చట్టబద్ధంగా, వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే విధంగా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని చెప్పారు. ప్రజలు పోలీసు శాఖపై విశ్వాసం ఉంచి, తమ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే మా ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రజావాణిలో మొత్తం 07 ఫిర్యాదుల్లో 03 భార్యభర్తల పిర్యాదులు03 భూతగాదాల ఫిర్యాదులు01 పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

లింగాల,మే 4,ప్రభాతవార్త : సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్సై చంద్రకాంత్ అన్నారు. సోమవారం జీలుగుపల్లి సర్పంచ్ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో పలువురు ఇటీవల లింగాల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన చంద్రకాంత్‌ను పోలీస్ స్టేషన్ లో ఘనంగాసన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ లింగాల మండలంలో శాంతిభద్రతలు క్షీణించకుండా ప్రణాళిక బద్ధంగా పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేస్తున్నదని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడేదే లేదని, పోలీసులు ప్రజలకు రక్షణ కవచంలా పనిచేయడమే ప్రధాన ధ్యేయం అన్నారు. నేరాలు అదుపు చేసేందుకు యువత, స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘాలు, వివిధ రాజకీయ పక్షాలు పోలీసుశాఖకు సహకరించాలని సూచించారు. సమాజంలోని సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ వాడటం చట్టరీత్యా నేరమని అన్నారు.సరదాల కోసం డ్రగ్స్ అలవాటు చేసుకుంటే అది భవిష్యత్తును నాశనం చేస్తుందని,డ్రగ్స్ నిర్మూలించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు బానిస కావద్దని సూచించారు. డ్రగ్స్ వాడటం వల్ల కలిగే అనార్థాలు, సైబర్ క్రైమ్, సోషల్ మీడియాపై గ్రామాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు. యువత సన్మార్గంలో ప్రయాణిస్తూ సామాజిక సేవలో ముందంజలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీలుగు పల్లి సర్పంచ్ రవీందర్ నాయక్, ఉప సర్పంచ్ మల్లయ్య, శ్రీను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వేబ్రిడ్జ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

వేబ్రిడ్జిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ, మే 4 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారి పక్కన శ్రీ బాలాజీ రైస్ మిల్లు ముందు నూతనంగా ఏర్పాటు చేసిన వే బ్రిడ్జిను నిర్వాహకులు కాదురామ్‌నాయక్, శేఖర్‌నాయక్, రవినాయక్‌తో సోమవారం సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రిబ్బన కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ప్రాంత ప్రజలతో పాటు రైతులు వ్యాపారస్తులతో పాటు అవసరమున్నవారికి సరైన తూకంతో సౌకర్యంగా ఉండునని నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, దిశా కమిటీ సభ్యులు మోతిలాల్‌నాయక్, జక్కుల చిన్న జంగయ్య యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు హరి కిషన్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చెర్కరాజశేఖర్, కేశమల్లకృష్ణ, సర్పంచులు గన్యానాయక్, మహిపాల్, ఫుల్ సింగ్ నాయక్, శంకర్‌నాయక్, ఉపసర్పంచ్ శ్రీను ముదిరాజ్ ఉన్నారు.

శ్రీచౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి

చెన్నారం ఆలయాన్ని దర్శించుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

రేవల్లి, మే4 ప్రభాతవార్త: ఎదుల మండలం చెన్నారం గ్రామంలోని శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయాన్ని మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ప్రాంత ప్రజల సుఖసంతోషాలు, శ్రేయస్సు కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ స్వామి రెడ్డి, ఉమ్మడి మండల మైనార్టీ నాయకులు అబ్దుల్ మహమూద్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు బిచ్చిదాసు, బత్తుల ఆశన్న, చౌడేశ్వరీ ఆలయ పూజారి పూదూరు బాల్ చిన్నయ్య, 2వ వార్డు మెంబర్ ఆకుల రాముడు, 1 వ వార్డ్ మెంబెర్ బత్తుల పెద్ద మల్లయ్య, గుంటి దేవరాజు, తుమ్మలి నాగమల్లయ్య, బత్తుల చిన్న మల్లయ్య, బత్తుల మద్దిలేటి, గంగనామోని సురేష్, బత్తుల సంజీవ, గంగనామోని సాయిలు, నెంబర్ సాయిలు, గంగనమోని సుల్తాన్, పూదూరు బాలయ్య, బత్తుల పెద్ద కుర్మయ్య, పూదూరు మహేష్, అప్పల శ్రీశైలం, పూదూరు పరమేష్, గంగనమోని శ్రీనివాసులు అధిక సంఖ్యలో భక్తులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

మట్టి ఆరోగ్య పరిరక్షణపై అవగాహన

మద్దూరు, మే 4 ప్రభాతవార్త : మద్దూరు మండలం దోరేపల్లి, కొత్తపల్లి మండలం భూనేడు గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాలు నిర్వహించారు. అధికారులు ప్రవీణ్ కుమార్, కె.రమేష్‌రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మట్టి ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ, మట్టి పరీక్షలు చేసి నివేదికల ఆధారంగా సమతుల్య ఎరువులు వినియోగించాలని సూచించారు. అధిక రసాయన ఎరువుల వాడకం మట్టికి హానికరమని, సేంద్రీయ విధానాలను అనుసరించాలని తెలిపారు. అలాగే రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేసి, వాటి ద్వారా భూమి పోషకాల స్థితిని తెలుసుకుని శాస్త్రీయ సాగు చేస్తే ఖర్చులు తగ్గి దిగుబడి పెరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో రైతుల సమస్యలపై చర్చించి, అధికారుల నుంచి సూచనలు అందించారు. ప్రజాప్రతినిధులు, సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.



రైతు వారోత్సవాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

నిరంతరం ప్రజాసేవలో...

ఘనంగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి జన్మదినోత్సవం

తల్లితో ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర, మే4 ప్రభాతవార్త: దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని తల్లి ఆశీర్వాదం తీసుకుని, కుటుంబ సమేతంగా శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా నిరంతరం సేవలందిస్తూ ముందుకు సాగుతానన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను తెలుసు కుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అభివృద్ధి కార్యక్రమాలతోపాటుసంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికి చేరేలా చర్యలు తీసు కుంటామన్నారు. అనంతరం కౌకుంట్ల, దేవరకద్ర మండలాల, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొని, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి గజమాల, శాలువాతో, ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యేతో కలిసి కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్‌కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్‌రావు, కౌకుంట్ల సర్పంచ్ నరేష్ కుమార్, గూరకొండ సర్పంచ్ దాసరి చినమ్మ ఉషనప్ప, మున్సిపల్ వైస్‌చైర్మన్ యుగంధర్ రెడ్డి, దేవరకద్ర మండలఅధ్యక్షులు అంజిల్‌రెడ్డి, గురకొండ ఉషనప్ప, వట్టెంశివకుమార్, ఎమ్మెల్యే సోదరుడు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. తదనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అధికారులకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, జిఎంఆర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి గజమాలతో సన్మానించిన మున్సిపల్ వైస్ చైర్మన్

ఎమ్మెల్యే సొంత ఊరులో గురకొండ పెద్ద రాజమూర్ నాయకులు కలిసి జిఎంఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

కౌకుంట్ల మండల అధ్యక్షులు, ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే చిత్రపటాన్ని బహుకరిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే జన్మదిన పురస్కరించుకొని రక్త దానం చేసిన కౌకుంట్ల సర్పంచ్, మండల అధ్యక్షులు

ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్‌రెడ్డి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించిన దృశ్యం

కట్టను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

● బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్

ధ్వంసం చేసిన కుంటకట్టను పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

వనపర్తి రూరల్, మే4, ప్రభాతవార్త: వనపర్తి మండలం కాశీంనగర్ గ్రామానికి సంబంధించిన మినుముకుంట కట్టను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అన్నారు. సోమవారం రైతులతో కలిసి ధ్వంసం అయిన ప్రదేశాన్ని సందర్శించి రైతులకు సంఘీభావం తెలిపారు. ఇరిగేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కుంట కట్టను పునరావృతం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని బీఆర్ఎస్ నాయకులు, రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతు రాము మాట్లాడుతూ కాశీంనగర్ గ్రామానికి చెందిన మినుముకుంట, పుల్లయ్య కుంట అనే కట్టని గ్రామంలోని కాంగ్రెస్ నాయకుడు తన పొలంలో ఉందన్న కారణంగా ధ్వంసం చేస్తున్నాడని, ఈ కుంటకి గత 20 సంవత్సరాల నుండి పనికహార పథకం, మిషన్ కాకతీయ పథకం కింద సంబంధించిన పనులు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కట్టకి తూము, అలుగు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకట్ట తొలగించడం వల్ల రైతులు పొలం దగ్గరికి వెళ్లడానికి, కింది భాగంలో ఉన్న బోర్లకి భూగర్భజలం సంబంధించిన ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. కట్టని మళ్లీ పునర్నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల పార్టీ అధ్యక్షులు కె మాణిక్యం, నాయకులు రఘు వర్ధన్ రెడ్డి ,దేగ మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము, ఉల్లెందుల రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

● మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వరి రకాలను సాగు చేయాలి
● పాలెం వ్యవసాయ కళాశాల ప్రొ॥ (కీటక శాస్త్రం) డా.కె.కవిత

మాట్లాడుతున్న ప్రొ॥ డా.కవిత

గోపాల్ పేట్, మే4 ప్రభాతవార్త: గోపాల్ పేట మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మొదటి రోజు గోపాల్ పేట, మున్ననూరు, ఎదుట్ల, పొలికేపహాడ్, బుద్దారం లలో ఉన్న రైతు వేదికలో, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం మున్ననూరు, బుద్ధారం గ్రామాలలో నిర్వహించబడింది. సోమవారం పాలెం వ్యవసాయ కళాశాల ప్రొ॥ (కీటక శాస్త్రం) డా.కె.కవిత , డా.రామ్ ప్రకాశ్, డా.దివ్య డా.చైతన్య పంటలు, తోటపంటల సాగులో సేంద్రియ వ్యవసాయ ప్రాముఖ్యతను వివరించారు. యూరియా వినియోగాన్ని తగ్గించడం, సూచనల మేరకు ఎరువులను వాడడం, నేల సారాన్ని పెంచేందుకు పప్పుదినుసులతో పంటల మార్పిడి (క్రాప్ రోటేషన్) పాటించడం గురించి ఆమె తెలియజేశారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వరిరకాలను సాగు చేయాలని సూచించారు. అదనంగా, పంటల సాగుకు వివిధ రకాల నీటిపారుదల పద్ధతుల ప్రాముఖ్యతను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ ఎం.మోతిలాల్ నాయక్ కూడా పాల్గొని వ్యవసాయ యాంత్రీకరణ యొక్క అవసరం, ప్రయోజనాలను వివరించారు. ఆధునిక యంత్రాల వినియోగంద్వారా ఖర్చులను తగ్గించడం, పని సామర్థ్యాన్ని పెంచడం, సమయాన్ని ఆదా చేయడం వంటి అంశాలను రైతులకు తెలియజేశారు. రైతు వారోత్సవాలలో భాగంగా రైతులకు ప్రత్యామ్నాయ పంటలసాగు, నేల ఆరోగ్యం, ఎరువుల యాజమాన్యం, సన్న రకాల సాగు గురించి తెలియ చేయడం జరిగినది. అలాగే సాయిల్ హెల్త్ కార్డ్ లను రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారి కరుణశ్రీ, సహాయ వ్యవసాయ విస్తరణ అధికారులు నాగరాజు, శిరీష, జయప్రకాశ్, అంజనమ్మ మరియు మల్లేశ్, హెచ్‌ఈఓ రేవతి, మున్ననూరు గ్రామ సర్పంచ్, తాడిపర్తి గ్రామ సర్పంచ్, చాకలపల్లి గ్రామ సర్పంచ్, పొలికేపహాడ్ గ్రామ సర్పంచ్, కర్ణామయ్య కుంట తండా సర్పంచ్, ఆముదాల కుంట తండా సర్పంచ్, బుద్ధారం గ్రామ సర్పంచ్, ఎదుట్ల సర్పంచ్, మున్ననూరుపంచాయతీ కార్యదర్శి బి.శేఖర్, మాజీ జెడ్పీటీసీ ఆర్.రాజేశ్వర్‌రెడ్డి, తాడిపర్తి ఉప సర్పంచ్ డి.రామచంద్రన్, ఆయా గ్రామ వార్డు సభ్యులు రైతు సంఘం అధ్యక్షుడు జె. గోవర్ధన్‌రెడ్డి, డి.ధీరమల్లు, టి.శశికాంత్ (కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు) అన్ని గ్రామల రైతులు పాల్గొన్నారు.

రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

రైతు వారోత్సవాల పోస్టర్‌ను విడుదల చేస్తున్న శాస్త్రవేత్తలు

లింగాల, మే 4, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వారోత్సవాలలో భాగంగా అదే విధంగా ప్రొ॥ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాలను లింగాల రైతు వేదికలో సంయుక్తంగా సోమవారం నిర్వహించారు. మొదటగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెం శాస్త్రవేత్త డా. కె.మమత మాట్లాడుతూ వ్యవసాయంలో యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలన్నారు. పంట మార్పిడి లో భాగంగా అపరాలను, నూనె గింజ పంటలను, ముఖ్యంగా కోతుల బెడద అడవి పందుల బెడద లేని ఆముదం పంటను యాసంగిలో వేయవలసిందిగా సూచించారు. అదేవిధంగా వ్యవసాయానికి అవసరమయ్యే నీటి వనరులను సక్రమంగా వినియోగించాల్సిందిగా నీటి ఆదా చేయవలసిందిగా దాని కొరకై డ్రిప్పు స్ప్రింక్లర్ పద్ధతుల ద్వారా నీటి యాజమాన్యం చేపట్టవలసిందిగా రైతులను కోరారు. అధిక యూరియా వాడడం వల్ల రైతులకు సాగుభూమికి జరిగే నష్టాలను వివరించారు. శాస్త్రవేత్త డా. జి. ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్లో అధికంగా డిమాండ్ ఉన్న వరి రకాలను వ్యవసాయంలో రసాయనాలను వాడేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి అనిల్ మాట్లాడుతూ వ్యవసాయంలో నేల సంరక్షణ భూసార పరీక్ష ఆధారిత ఎరువులు యాజమాన్యం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి రైతులు ఆ దిశగా ఆలోచించవలసిందిగా కోరారు. పశు వైద్యాధికారిని డా. ప్రియాంక మాట్లాడుతూ మండలంలో పశుపోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వేసవికాలంలోపాటించవలసిన మెలకువలను రైతులకు వివరించారు. అనంతరం రైతు వారోత్సవాల్లో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారి రవి మాట్లాడుతూ భూసార పరీక్షలకు మట్టి నమూనా సేకరణ ఏవిధంగా చేపట్టాలో వీడియో రూపంలో, డెమో రూపంలో చేసి రైతులకు చూపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు తమ సమస్యలను, సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి నివృత్తి చేసుకున్నారు. రైతులు శాస్త్రవేత్తలను, వ్యవసాయ శాఖ సిబ్బందిని నాణ్యమైన విత్తనాలను సూచించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో లింగాల గ్రామ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య, ఉపసర్పంచ్ నాయకపు వీరాస్వామి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం పాలెం నుండి శాస్త్రవేత్తలు, డా. మమత, డా. ఈశ్వర్ రెడ్డి, వ్యవసాయ అధికారి అనిల్, వ్యవసాయ విస్తరణ అధికారి రవి, పశు వైద్యాధికారిని ప్రియాంక, మండలంలోని వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకురుమూర్తి స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



శ్రీకురుమూర్తి స్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు

చిన్న చింతకుంట, మే4 ప్రభాతవార్త: ప్రజాభిమానంతో నిరంతరం ప్రజాసేవలో ఉంటానని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం తనపుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు అభిమానుల మధ్య జన్మదిన కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకురుమూర్తి స్వామి ఆశీస్సులు కార్యకర్తలు, ప్రజల అభిమానంతో నిరంతరం ప్రజాసేవలో ఉంటూ ప్రజా సంక్షేమానికి పాటుపడతారని ఆయన తెలిపారు. ఉదయం వడ్డేమాన్ సమీపంలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఎమ్మెల్యే దంపతులు, కుటుంబ సభ్యులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ కురుమూర్తి స్వామి ఆలయానికి చేరుకోని కొండపైగల ముఖ ద్వారం వద్దకు చేరుకోగానే ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులకుఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీకురుమూర్తి స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులు, కుటుంబ సభ్యులకు శాలువా సత్కరించి ఆశీర్వచనాలు ఇచ్చారు. కొండ దిగువన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేశారు. ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తానని శ్రీ కురుమూర్తి స్వామి, శ్రీ రామలింగేశ్వరుని ఆశీస్సులు, ప్రజాభిమానంతోఆయురారోగ్యాలతో జీవిస్తానన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చెరువు చేయడమే తమ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

ఎండల తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి

పెద్దమందడి తహసీల్దార్ పాండు నాయక్

పెద్దమందడి, మే 4 ప్రభాతవార్త : పెద్దమందడి మండలంలో రోజురోజుకు ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ పాండు నాయక్ సూచించారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు దాదాపు 40డిగ్రీల వరకు నమోదవుతున్నాయని ఆయన తెలిపారు. ఈ పరిస్థితుల్లో ముఖ్యంగా రైతులు పనికి పథకం కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మధ్యాహ్నవేళలో అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. తాగునీటిని తరచుగా తీసుకోవడం ద్వారా డీహైడ్రేషన్ నివారించవచ్చని చెప్పారు. తలపై గుడ్డ లేదా టోపీ ధరించడం ద్వారా ఎండ ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. వృద్ధులు చిన్నపిల్లలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎండల తీవ్రతను తట్టుకోలేని పరిస్థితుల్లో వెంటనే వైద్యులను సంప్రదించాలనిఅన్నారు. గ్రామాల్లో ప్రజలు పరస్పరం సహకరించుకొని జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఎండా కాలంలో అప్రమత్తతో వ్యవహరిస్తే ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తహసిల్దార్ పాండు నాయక్ తెలిపారు.

మానవత్వం చాటుకున్న ఎస్ఐ లెనిన్

అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తున్న ఎస్సై లెనిన్

బాలానగర్, మే4 ప్రభాతవార్త: పోలీసులు కర్కశంగా వ్యవహరించడమే కాకుండా, మానవత్వాన్ని కూడా ప్రదర్శిస్తారని బాలానగర్ ఎస్ఐ లెనిన్ చాటిచెప్పారు. వివరాల్లోకి వెళితే.. బాలానగర్ మండల కేంద్రంలో స్థానిక ఎస్‌బీఐ బ్యాంకు ముందు చిన్న రేవల్లి గ్రామానికి చెందిన ఎల్లారెడ్డి (60) సోమవారం గుండెపోటుతో బెంచ్‌పై అపస్మారక స్థితిలో పడిపోయాడు. సమాచారం అందుకున్న వెంటనే ఎస్సై లెనిన్ సంఘటన స్థలానికి చేరుకుని సమయస్ఫూర్తితో సీపీఆర్ నిర్వహించారు. తర్వాత కానిస్టేబుళ్లు రాము, రఘుతో కలిసి ఎల్లారెడ్డిని స్వహ స్తాలతో అంబులెన్స్‌లో ఎక్కించి, షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై లెనిన్ గతంలో కూడా మోతీ ఘనపూర్ గ్రామంలో ఓఅనాథ మృతదేహానికి సొంత ఖర్చుతో అంత్యక్రియలు నిర్వహించిమానవత్వాన్ని చాటారు. అలాగే పోలీస్ స్టేషన్‌కు తమ సమస్యలను విన్నవించుకోవడానికి వచ్చే ప్రజలు ఎండలో ఇబ్బంది పడకుండా రేకులషెడ్ ఏర్పాటు చేయించారు. ఏ ఘటన జరిగినా వెంటనేస్పందిస్తూ, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్న ఎస్సై లెనిన్ సేవలను స్థానికులు ప్రశంసిస్తున్నారు.

ఇందిరమ్మ ఇండ్లతో
పేదల సొంతింటి కల సాకారం

పెద్దముండడి, మే4 ప్రభాతవార్త : పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామ న్యూ ఎస్సీ కాలనీకి చెందిన దయ్యాల పద్మ నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. దయ్యాల పద్మ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ నాయకులు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకొని ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సొంతింటి కలను నిజం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని తెలిపారు. దయ్యాల పద్మ నూతన గృహ నిర్మాణం పూర్తి చేసుకుని గృహ ప్రవేశం జరుపుకోవడం ఆనందకరమని ఆమె కుటుంబ సుఖత సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ సంక్షేమం పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామం మాజీ సర్పంచ్ మల్లికార్జున్, వార్డు సభ్యులు నాగభూషణ్, మద్దూరు నరసింహ, గుండెల ఆంజనేయులు, మద్దూరు వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పగలు వెలుగుతున్న వీధి దీపాలు

పట్టించుకోని అధికారులు

శ్రీరంగాపూర్, మే 4 ప్రభాతవార్త : శ్రీరంగాపూర్ మండలంలోని కంభాలాపురం గ్రామంలో గత 5 నెలల నుంచి 4వార్డు, 8 వార్డ్ నందు వీధి దీపాలు రాత్రి పగలు అని తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయి. ఈ విషయంపై కాలనీ ప్రజలు గ్రామ సర్పంచ్ విజయకుమార్ రెడ్డి కరెంటు లైన్మెన్, ఏఈ కి ఈ సమస్యను పరిష్కరించాలనిఫిర్యాదు చేసినకాలయాపన చేస్తూ పట్టించుకోవడంలేదని తెలిపారు. ఈ విషయంపై వెంటనే ఉన్నతాధికారులు స్పందించి ఎక్కడ సమస్య ఉన్నదో గుర్తించి వీధి దీపాల సమస్యను పరిష్కరించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలు

శాంతిభద్రతల పరిరక్షణలో కీలకపాత్ర పోషించాలి

జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన అదనపు ఏఎస్పీ

వనపర్తి, మే4 (ప్రభాతవార్త): వనపర్తి జిల్లా నూతన అదనపు పోలీస్ సూపరింటెండెంట్ (అడ్మిన్)గా బాధ్యతలు స్వీకరించిన రాజేష్ మీనా, సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభిను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మీరు అదనపు ఏఎస్పీ (అడ్మిన్)గా బాధ్యతలు స్వీకరించడం సంతోషకరం. యువ ఐపీఎస్ అధికారిగా మీలో ఉన్న ఉత్సాహం, సేవా దృక్పథం జిల్లాకు ఎంతో మేలు చేస్తాయని విశ్వసిస్తున్నానన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో మీరు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది. ముఖ్యంగా మహిళల భద్రత, బాలల సంరక్షణ, సైబర్ నేరాల నియంత్రణ వంటి అంశాలలో ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అన్నారు.

ప్రజావాణికి 19 ఫిర్యాదులు

◆ ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి : అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను

ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

నారాయణపేట, మే 4 (ప్రభాతవార్త : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను సమర్పించారు. ఈ సందర్బంగా ప్రజల సమస్యలను సావధానంగా విన్న అదనపు కలెక్టర్, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా నిరంతరం పరిశీలిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.కాగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 19 ఫిర్యాదులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కార్మికుల 9 నెలల బకాయిలను వెంటనే చెల్లించాలి

◆ ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ

లేబర్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మిక నాయకులు

వనపర్తి, మే 4, (ప్రభాతవార్త): వనపర్తి జిల్లా కోర్టులో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులకు గత తొమ్మిది నెలల నుంచి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వనపర్తి జిల్లా లేబర్ ఆఫీసర్ (ఎఎల్ఓ) చుక్క రవి కి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్బంగా ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ జిల్లా కోర్టులో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడంలేదని అరకొరక జీతాలు మాత్రమేచెల్లిస్తున్నారని చెల్లించే జీతాలుకూడా తొమ్మిది నెలల నుండి చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్రమైన ఆందోళన గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. న్యాయ వ్యవస్థకు దిక్సూచి అయిన కోర్టులను శుభ్రం చేస్తున్న కార్మికుల జీతాలు చెల్లించకపోవడం శోషనీయమన్నారు. ఏజెన్సీ నిర్వాహకులు కార్మికులకు జీతాలను అకౌంట్లో కాకుండా చేతికి అందించడం జరుగుతుందని ఇది చట్ట విరుద్ధం అని తెలిపారు. కార్మికులకు నెలకు కేవలం రూ.8,400లు మాత్రమే చెల్లిస్తున్నారని అందులో రూ.2,400పిఎఫ్‌కట్ అవుతూ.. చేతికి మాత్రం రూ.6,000 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. కార్మికులకు చట్ట ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని. కనీస వేతనం రూ.26,000 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే పెండింగ్లో ఉన్నటు వంటి 9 నెలల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు కురుమయ్య, కార్మికులు బాలేశ్వరమ్మ, సుజాత, యాదమ్మ, లలిత, మహ్మద్‌బీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదివే లక్ష్యంగా ముందుకు సాగాలి

విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి జయశంకర్

ఖిల్లాగణపురం మే 4, (ప్రభాతవార్త; విద్యార్థులు చదువుకునే లక్ష ్యంగా ముందుకు సాగాలని తహసిల్దార్ సుగుణ మండల విద్యాధికారి జయశంకర్ అన్నారు. సోమవారం స్థానిక ఎం ఆర్ సి భవనం ఆవరణలో ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షలలో మండల విద్యార్థులు మామిడిమాడ పాఠశాలకు చెందిన హరిహర 543 మార్కులు, మోడల్ స్కూల్ కు చెందిన మానస 542 మార్కులు, సోలిపూర్ జడ్పీహెచ్ఎస్ కు చెందిన నందకిషోర్ 50039 మార్కులు సాధించడంతో వారిని శాలువాలతో సన్మానించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని చెప్పారు. చదువుకునే వారికోసం ప్రభుత్వం అనేక రకాలుగా సహకరిస్తుందని దీనిని విద్యార్థులువినియోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రాజశేఖర్, రాములు, మద్దిలేటి ఎంఆర్సి సభ్యులు వెంకటేష్ , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జియంఆర్ జన్మదిన వేడుకలు

ఎమ్మెల్యే జిఎంఆర్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

మూసాపేట్, మే4 (ప్రభాతవార్త): దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) జన్మది నాన్ని పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ కురుమూర్తిస్వామి వారిని కుటుంబ సమేతంగా కలసి దర్శించు కుని, ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు నిర్వహించిన జన్మదిన వేడుకలలోజిఎంఆర్పాల్గొన్నారు.ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి చంద్రశేఖర్, చక్రాపూర్‌గ్రామ సీనియర్ నాయకులు జి.లక్ష్మీనారాయణ, జి.బ్రహ్మయ్య గ్రామస్తులు, ఎమ్మెల్యేలు, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ నియోజకవర్గ కాంగ్రెస్ కుటుంబ నాయకులకు, కార్యకర్తలకు, యువకులకు, సీనియర్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మూసాపేట మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు భగవంతు, గూరకొండ ఆంజనేయులు, వార్డు మెంబర్ కృష్ణయ్య పాల్గొన్నారు.

రైతులకు నేల ఆరోగ్య కార్డుల పంపిణీ

దామరగిద్ద, మే 4 (ప్రభాతవార్త : ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వారోత్సవ కార్యక్రమాన్ని దామరగిద్ద మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, సుస్థిర వ్యవసాయ ప్రాముఖ్యత, ఎరువుల సమర్థవంతమైన వినియోగం, సహజ వ్యవసాయం వంటి అంశాలపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు.అనంతరం రైతులకు నేల ఆరోగ్య కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దామరగిద్ద తండా సర్పంచ్ శరణ్య నాయక్, గ్రామ ఉప సర్పంచ్ సత్తి సత్యనారాయణ, ఏఈఓ శివజ్యోతి, రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలి

రైతులు ప్రైవేటు వ్యక్తులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దు : ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

వీపనగండ్ల మే 4, (ప్రభాతవార్త; వీపనగండ్ల మండల కల్వరాల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సర్పంచ్ బండారి రాముడు, పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి జూపల్లి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర ఏ విధంగా అయితే కల్పించిందో అదే విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అలాగే ఎట్టి పరిస్థితుల్లో రైతులకు అన్యాయం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.అలాగే ఏ గ్రేడ్ వరి ధాన్యం క్వింటారకు 2387 రూపాయలు బి గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయల కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు మంత్రి జూపల్లి తెలిపారు. రైతులు పండించిన ధాన్యం గింజ కూడా పక్కదారి పడితే ప్రతి ఒక్కరిపైన చర్య ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీలు కాశీనాథ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చక్ర వెంకటేష్, వెంకటరాజయ్య, రమేష్‌గౌడ్, ఎండి అఖిల్,శేఖర్, జుర్రు నరసింహ,బత్తుల రాముడు,రామచంద్రయ్య, రాజయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు మహిళా సమాఖ్య మహిళలు బుక్కు కీపర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

●వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

వనపర్తి ప్రతినిధి, మే 4 (ప్రభాతవార్త): జిల్లాలో ఎప్పుడైనా ఎక్కడైనా అకస్మాత్తుగా వర్షాలు పడే ప్రమాదం ఉంటుందని, అందువల్ల వడ్లు తడిసి, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రతి రోజు కనీసం 56 వేల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, సహచర మంత్రులు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, క్రీడలశాఖమంత్రి వాకిటి శ్రీహరి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్రతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా పౌర సరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ అకాల వర్షాలకు వరి తడిచిపోయి రైతులు ఇబ్బందులు పడకుండా జిల్లా కలెక్టర్లు ముందస్తు చర్యలు తీసుకోవాలని వరికొనుగోలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి చాలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని సూచించారు. అకాల వర్షాలు ఎప్పుడైనా ఎక్కడైనా పడవచ్చని వర్షాలకు వడగండ్ల వానకు వరి తడిసిపోయి రైతులు నష్టపోవడానికి మీరు లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యతలు కలెక్టర్లు తీసుకోవాలని ఆదేశించారు. గత రెండు సీజన్‌లలో తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు చాలా విజయవంతంగా జరిగిందని ఈసారి సైతం ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేసి రైతులు నష్టపోకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులకు సూచనలు ఇస్తూవడ్లు ప్రతి రోజు కొనుగోలు కేంద్రానికి ఎన్ని వడ్లు వచ్చాయి, కొనుగోలు చేసిన వడ్లు ఎంత, మిగిలి ఉన్న వడ్లు ఎంత, మిల్లుకు తరలించిన వడ్లు ఎంత అనే వివరాలు రోజువారిగా నివేదిక ఇవ్వాలని పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్,జిల్లా పౌరసరఫరాల అధికారి విశ్వనాథ్, పిడిడిఆర్డిఓ ఉమాదేవి, డిఎం సివిల్ సప్లై ఆంజనేయులు, డిసిఒ బి.రాణి, మార్కెటింగ్ అధికారిస్వరణ్‌సింగ్ పాల్గొన్నారు.

గడువు తీరిన మందులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

- **నారాయణపేట జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక**
- **మందులు, ప్రసవాలు, టీకాల నమోదుపై వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్**

పిహెచ్‌సీలో మందుల వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

ధన్వాడ, మే4 (ప్రభాతవార్త): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు వార్డులను పరిశీలించి,అందుతున్న వైద్య సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. మందుల నిల్వలను పరిశీలించిన కలెక్టర్, గడువు తీరిన మందులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి ఆదేశించారు. టీకాలగదిని సందర్శించి, వ్యాక్సినేషన్, ఈఎన్‌సీ, ఎన్‌సీడీ నమోదు వివరాలపై ఆరా తీశారు. కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది సంఖ్య, ఏఎన్ఎంల వివరాలను మెడికల్ ఆఫీసర్‌ను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో నెలకు జరిగే ప్రసవాల సంఖ్య, గత నెలలో నమోదైన గర్భిణుల వివరాలను సమీక్షించిన ఆమె, ఆసుపత్రిలో జరిగిన ప్రసవాలు, జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేసిన కేసులు,సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ప్రసవాలు, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా స్టోర్ రూమ్, ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించి, ఓపీ నమోదు, రోజువారీ రోగుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా లేదాఅని కంప్యూటర్ రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య సేవల నాణ్యతను మెరుగుపరచాలని, అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

రైస్ మిల్లుల యజమానుల గుప్పిట్లో కొనుగోలు కేంద్రాలు

■ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని సిపిఎం, సిఐటియు ఆరోపణలు

కొనుగోలు కేంద్రంలో ధాన్యం వద్ద రైతుల పడిగాపులు

రైతుల వద్ద వివరాలు అడిగి తెలుసుకుంటున్న సిపిఎం, సిఐటియు నాయకులు

నారాయణపేట, మే 4 (ప్రభాతవార్త): జిల్లాలో రైస్ మిల్లు యజమానులు కొనుగోలు కేంద్రాలను తమ గుప్పిట్లో ఉంచుకొని రైతులను నిలువ దోపిడీ చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. వెంకట్రామిరెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ తీవ్రంగా విమర్శించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సింగారం గేట్ సమీపంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని వారు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్య లను వారి దృష్టికి తీసుకువచ్చారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం, 40 కిలోల బస్తాకు 3 నుంచి 4 కిలోల వరకు తరుగు తీస్తున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకు వచ్చిన రైతులు వారం రోజుల పాటు వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు.నిబంధనల ప్రకారం ఖాళీ బస్తా బరువుకు 600 గ్రాములు మాత్రమే తరుగు తీయాల్సి ఉండగా, కొనుగోలు కేంద్రాల వద్ద సుమారు కిలోన్నర, రైస్ మిల్లుల వద్ద మరో కిలోన్నర తక్కువగా తూకం వేస్తున్నారని తెలిపారు.అదనంగా 100 బస్తాల కు మరో 40 కిలోల బస్తా తీసుకుంటున్నారని, మొత్తం మూడు కిలోల చొప్పున ధాన్యాన్ని కోత పెడు తున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లు యజమానులు కుమ్మక్కై రైతులను దోపిడీ చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. గత సంవత్సరంలో లేవీ బకాయిఉన్న రైస్ మిల్లులపై ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఘనంగా ఎంపీ డీకే అరుణమ్మ జన్మదిన వేడుకలు

ఎంపి డికె అరుణ జన్మదినం సందర్భంగా రక్తదానం చేస్తున్న బిజెపి నాయకులు

నారాయణపేట, మే 4 (ప్రభాతవార్త : నారాయణ పేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు వద్ద ఎంపీ డీకే అరుణ జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, రతంగ పాండు రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువకులను వారు అభినందించారు. యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, మాజీ అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ కొండ శ్వేత, వైస్ చైర్‌పర్సన్ మంజుల జీఆర్ రెడ్డి, కౌన్సిలర్లు, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రఘురామయ్య గౌడ్, సిద్ధి వెంకట్రాములు, మిర్చి వెంకటయ్య, పోషల్ వినోద్, బి.కృష్ణ కౌన్సిలర్లు సత్య రఘుపల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవ ఎరువులతో అధిక దిగుబడులు

-ప్రొపెసొర్లు డాక్టర్ వి.స్వర్ణలత, పి.మహేష్

సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

వంగూరు, మే 4 (ప్రభాతవార్త): యూరియా వాడకాన్ని తగ్గించి, జీవ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలని, తద్వారా సాగు ఖర్చును తగ్గించుకోవడమే కాకుండా నేల ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చునని శాస్త్రవేత్తలు డాక్టర్ వి.స్వర్ణలత,పి.మహేష్‌లు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్టంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్స వాలలో మొదటి రోజు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పాలెం కళాశాల) నాగర్‌కర్నూల్ జిల్లాలోని వంగూరు మండలం రంగపూర్ గ్రామపంచాయతీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన శాస్త్రవేత్తలు అయిన డా.వి. స్వర్ణలత, పి. ఉమామహేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరై రైతులకు పలు సూచనలు చేశారు.అధిక రసాయనాల వాడకం వల్ల నేలకు, పంటకు, మనుషులకు కలిగే నష్టాలను వివరిస్తూనే, పంట మార్పిడి ప్రాధాన్యతను మరియు విశ్వవిద్యాలయ ప్రముఖ వరి వంగడాల గురించి అవగాహన కల్పించారు. ఈ సదస్సులో రంగపూర్ గ్రామం మరియు పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కే.మల్లయ్య, వ్యవసాయ అధికారి ప్రియా దర్శిని, వ్యవసాయ విస్తరణాధికారి హరిణి, పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, స్థానిక ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

వడ దెబ్బతో వ్యక్తి మృతి

వీపనగండ్ల మే 4, (ప్రభాతవార్త; వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన కుమ్మరి మురళి వయసు 45 సంవత్సరాలు అనే వ్యక్తి వడదెబ్బకు సోమవారం నాడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే ఇతని తండ్రి కుమ్మరి బాలస్వామి కి పశువులు ఉన్నాయి. ఇతను ఆదివారం రోజు పశువులు మేపడానికి అడవికి తీసుకొని పోయి నాడు అదే రోజు వడదెబ్బ తగిలి కొద్దిగా అస్వస్థకు గురైన అతనిని చికిత్స కోసం హాస్పిటల్ కు తీసుకపోవడంలో ఆలస్యం జరిగింది. ఎలాంటి ట్రీట్మెంట్ ఇవ్వకపోవడం వల్ల అతను సోమవారం ఉదయం స్పృహ కోల్పోయి రోడ్లమీద పడడంతో సమీప కొంత వ్యక్తులు చూసి అతన్ని హాస్పిటల్కు ఉదయమే తీసుకుపోగా అతని పరిస్థితి బాగాలేదు వనపర్తికి ఏరియా హాస్పిటల్ తీసుకుపోండి అని అతని తల్లిదండ్రులకు తెలపడంతో వారు వనపర్తికి సుమారు పది గంటలసమయంలో తీసుకుపోయారు.అప్పటికే అతని పరిస్థితి బాగాలేకపోవడంతోహాస్పిటల్లోనే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు.

మత్స్యకారులు ఎన్ఎఫ్‌డిపిలో నమోదు తప్పనిసరి

నారాయణపేట, మే 4 (ప్రభాతవార్త): జిల్లాలోని మత్స్యకారులు నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్‌ఫాం ఎన్ఎఫ్‌డిపిలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా మత్స్య శాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు తమ సంఘంలోని సభ్యులు ఇప్పటివరకు ఎన్ఎఫ్‌డిపిలో రిజిస్ట్రేషన్ చేయించుకోకపోతే, అట్టి సభ్యులను తక్షణమే తమ గ్రామ సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ కు తీసుకెళ్లి ఎన్ఎఫ్‌డిపి పోర్టల్‌లో నమోదు చేయించాలని సూచించారు. భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే అన్ని సంక్షేమ పథకాలు, అలాగే ప్రమాదవశాత్తు మరణించిన పక్షంలో అందించే బీమా పథకాలకు కూడా ఎన్ఎఫ్‌డిపి నమోదు తప్పనిసరి అవుతుందని పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీ లోపు సంబంధిత సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకొని ఇప్పటివరకు నమోదు చేయని సభ్యులను గుర్తించి, వారి పేర్లను ఖచ్చితంగా ఎన్ఎఫ్‌డిపి పోర్టల్‌లో నమోదు చేయించాలని కోరారు. లేకపోతే కేంద్ర,రాష్ట్రప్రభుత్వ పథకాలప్రయోజనాలకు అనర్హులుగా గుర్తించబడే అవకాశం ఉండినష్టపోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

దామరగిద్ధలో రిపోర్టర్ కారుకు నిప్పు

కారుకు నిప్పు పెట్టిన దృశ్యం

దామరగిద్ద, మే4 (ప్రభాతవార్త): దామరగిద్ద మండలం వత్తుగుండ్ల గ్రామానికి చెందిన రిపోర్టర్ నర్సిములు కారుకు గుర్తుతెలియని దుండగులు నిప్పంటించిన ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.టీఎస్ 07 జీ టి 2277 నంబర్ గల కారును లక్ష ్యంగా చేసుకుని ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీఎం మాస్‌లైన్ జిల్లా నాయకుడు కాశీనాథ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కె. సత్యయాదవ్, టీయూసీఐ జిల్లా నాయకుడు నర్సింహ ఘటనను ఖండించారు. నిందితులను తక్షణమే గుర్తించి అరెస్ట్ చేసిబాధితుడికి న్యాయం చేయాలనివారు డిమాండ్ చేశారు. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి దుండగులను పట్టుకుంటామని తెలిపారు.

సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయండి

మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్‌గౌడ్

వీపనగండ్ల మే 4, (ప్రభాతవార్త; వీపనగండ్ల మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో రైతు వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డాక్టర్‌గౌడ్‌మాట్లాడుతూ.. సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయడం శ్రేయస్కరమని,వ్యవసాయ పెట్టుబడులు తగ్గుతాయని లాభాలు పొందే అవకాశం ఉందని అన్నారు. ఆధునిక పర్యావరణహిత వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు. రసాయనిక ఎరువుల వాడకండి తగ్గించి సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తే భూమి సారవంతంగా ఉంటుందని పంటల దిగుబడి అధికంగా ఉంటుందని రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతిలోవ్యవసాయం చేయాలని సలహాఇచ్చారు.సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేస్తే పోషక విలువలు పెరిగి పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను అందిస్తూ భూమి పోషక విలువలు తెలుసుకొని తదనుగుణంగా ఎరువులను ఎంత మోతాదులో ఉపయోగించాలని తెలుసుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి అభిలాష్,గ్రామ సర్పంచ్ స్వరాజ్య లక్ష్మి, గ్రామ ఉప సర్పంచ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపుపై సంబురాలు

కల్వకుర్తి, మే 4 (ప్రభాతవార్త): శాసనసభ ఎన్నికలలో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో అత్యధిక మెజార్టీ సాధించిన సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సంబురాల్లో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి పాల్గొని కార్యకర్తలతో కలిసిపెద్ద ఎత్తున బాణాసంచి కాల్చి స్వీట్స్ తినిపించి సంబురాలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఇన్‌చార్జి వై.శేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుర్మిద్ద యాదగిరి, రాజేందర్‌రెడ్డి,జంగయ్యయాదవ్, శశిధర్‌రెడ్డి, రాఘవరెడ్డి,రమేష్, రవి,గణేష్, యాదయ్య, పరమేష్, కొండల్, రామకృష్ణ, జంగయ్య, శివ, శ్రీనివాస్‌రెడ్డి, కుమార్‌తో పాటు తదితరులున్నారు.

జూనియర్ సివిల్‌జడ్జిగా ఎం.శ్రీనిధి బాధ్యతలు

కల్వకుర్తి, మే 4 (ప్రభాతవార్త): కల్వకుర్తి జూనియర్ సివిల్ కోర్టులో పనిచేస్తున్న న్యాయమూర్తి జె.కావ్య హైదరాబాదులోని కూకట్‌పల్లి జూనియర్ సివిల్ కోర్టుకు బదిలీ కావడంతో, ఆమె స్థానంలో నాగర్‌కర్నూల్‌లో పనిచేస్తున్న న్యాయమూర్తి ఎం.శ్రీనిధి సోమవారం విధులలో చేరారు. ఈ సందర్భంగా కల్వకుర్తి బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు ఎస్.మల్లేష్ ,ప్రధాన కార్యదర్శి జమీల్ అహ్మద్‌లు నూతన న్యాయమూర్తిని బార్ అసోసియేషన్ భవనంలో శాలువాతో సత్కరించి న్యాయవాదులు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు వెంకటరమణ, కృష్ణ యాదవ్, వేంకటేశ, రాంగోపాల్ సభ్యులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన జడ్జి ఎం.శ్రీనిధిని సన్మానిస్తున్న న్యాయవాదులు

ఐఎన్‌టియుసి జిల్లా కార్యదర్శిగా నియామకం

జగన్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

వంగూరు, మే 4 ప్రభాతవార్త: వంగూరు మండలం సర్వారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎత్తపు జగన్ ఐఎన్‌టియుసి నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆదివారం ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యాలయంలో సభ్యుల సమక్షంలో ఐఎన్‌టియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ సత్య అజిత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్,నాగర్‌కర్నూల్ జిల్లాఅధ్యక్షులు మేరావత్ లక్ష్మణ్ నాయక్ సమక్షంలో జగన్‌ను జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన జగన్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా కార్యదర్శి అప్పగించిన నమ్మకంగా ఉండి నా బాధ్యతలను నెరవేరుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు

శ్రీరంగాపూర్, మే 4 ప్రభాతవార్త: శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి మాట్లాడుతూ అన్నదాతలుఎవరు కూడా అధైర్య పడరాదని, వారు సాగుచేసిన వరి, మొక్కజొన్న పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఆమే పేర్కొన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వారు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలో విక్రయించవచ్చునని దళారుల మాటలు నమ్మి మోసపోకూడదని వారు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే అన్నదాతలకు ఎలాంటి సమస్యలు రానివ్వకుండా నిర్వాహకులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సుజాత, సీఈవో శివ, ఆనంద్ రెడ్డి, భీరం రాజశేఖర్ రెడ్డి, రామ్ రెడ్డి, యుగంధర్ రెడ్డి,రాజశేఖర్ యాదవ్, నిర్వాహకులు మార్ల కురుమూర్తి, శేఖర్ నాయుడు, గోవిందు, రాముడు, పరమేష్, మారుతయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపు సంబరాలు

- తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే
- మండల బీజేపీ అధ్యక్షులు నల్లె నర్సప్ప

సంబరాలు చేసుకుంటున్న బిజెపి నాయకులు

కృష్ణ, మే 4 ప్రభాతవార్త: క్రిష్ణ మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు నల్లె నర్సప్ప అధ్యక్షతన మండల కేంద్రంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ అద్భుత విజయం సాధించిన నేపథ్యంలో గెలుపు సంబరాలు జరుపుకున్నారు. ఈ మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబరాల్లో బాణా సంచా పేల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా హాజరైన జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ కుమార్ దీక్షిత్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి, తమిళనాడు, కేరళ లో రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు రాబోయే రోజుల్లో తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాల రాజకీయాలపై ఖచ్చితంగా ఈ ప్రభావం ఉంటుందని, తెలంగాణలో 2028 లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి నారాయణ బాట్, చేగుంట సర్పంచ్ తనయుడు సంజీవ్ రెడ్డి, తంగిడి ఉపసర్పంచ్ కీర్లింగ, చేగుంట ఉపసర్పంచ్ విజయగౌడ, మహిళా మోర్చా నాయకురాలు లక్ష్మి ్మ సింగ్,మాజీ సర్పంచ్ గుంతల హన్మంత్రాయ, నాయకులు సురేష్ బట్,బి.శంకరప్ప, బూత్ అధ్యక్షులు గుండెల మహేష్, గౌరీశంకర్, కట్ల తాయప్ప,బిలకంటి వెంకటేష్, రవి గౌడ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సర్పంచ్ వినతి



కొల్లాపూర్,మే 4 ప్రభాతవార్త: పెంట్లవెల్లి మండల మేజర్ గ్రామపంచాయతీకి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ,పలు సమస్యల పైన నాగర్ కర్నూల్ జిల్లా ప్రజావాణిలో సోమవారం ఎటికి పెంట్లవెల్లి సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ రాజేష్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మిషన్ భగీరథ నీళ్లు నెల రోజులైనా పెంట్లవెల్లి గ్రామానికి నీళ్ల రావడం లేదని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎటికి వారు వివరించారు. అలాగే పెంట్లవెల్లి మండలంలో మండలం మహిళా సమాఖ్య సొంతం భవనం కోసం, అంగన్‌వాడీ నూతన భవనాల నిర్మాణం కోసం అనుమతి ఇవ్వాలని కలెక్టర్ ఆఫీస్‌లో ఎటకు వివరించారు.అనంతరం పలుసమస్యల పై హౌసింగ్ పిడి, డిఆర్డిఎ డిపార్ట్మెంట్, మిషన్ భగీరథ శాఖల వారిగా పిలిచి పలు సమస్యల పైన అధికారులకు వివరించగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, వార్డు మెంబెర్స్ గోవు రాజు, కొత్తపేట కురుమూర్తి, యాగోస్, ఖలీల్, బత్తిని రాజు,శేషి నాయుడు, తుపాకుల సురేష్, బీజేవైఎం నాయకులు భరత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అబ్దుల్, సుధీర్, రాఫియొద్దీన్, మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

ఉపాధి కూలీలకు అవగాహన

మహబూబ్‌నగర్, మే 4, ప్రభాతవార్త : "ప్రజా పాలనాప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలోభాగంగా జిల్లా వ్యాప్తంగా వడదెబ్బ నివారణ చర్యలలో భాగంగా ప్రజలకు,ముఖ్యంగా 194 మంది ఉపాది హామీ పథకము కూలీలకు వడ దెబ్బ బారిన పడకుండా అవగాహన కల్పించారు. 2,126 ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ లు పంపిణీ చేశారు. క్షయ నిర్ధారణ కార్యక్రమమును ప్రాథమిక ఆరోగ్య కేంద్రం "రాజాపూర్ " పరిధిలోని కుచ్చరకల్ కేతిరెడ్డిపల్లి గ్రామములో క్షయ నిర్ధారణ కొరకు143 మందికి ఎక్స్‌రేలు మరియు 4 మందికి తెమడ పరీక్షలు చేశారు.ఇందులో ఒక్కరికి క్షయ పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు.దోమల ద్వారా వ్యాపించేవ్యాధుల నివారణ కార్యక్రమము ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరూరు పరిధిలోని గ్రామాలలో, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహించి అవగాహన కల్పించారు. 659 గృహాలను సందర్శించి నీటి నిల్వలలో లార్వా ను పరిశీలించగా 2గృహములలోలార్వానుగుర్తించి నిర్మూలన చర్యలుతీసుకున్నారు. నలుగురు జ్వరం తో వున్నవారిని గుర్తించి రక్త పరీక్షలు చేసి, చికిత్స చేశారు.

మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

◆ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

మహిళా సంఘాల భవానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

మదనాపురం, మే 4 ప్రభాతవార్త : రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకద్ర జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల మహిళా సంఘాల రూ.10 లక్షలతో అదనపు నూతన భవనాల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజచేశారు.అనంతరం తిర్మలాయపల్లె గ్రామంలో రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం భూమి పూజ చేశారు. పది తరగతి విద్యార్థులు టాపర్లు సన్మానం చేశారు. మండల నాయకులు జన్మదిన ం సందర్భంగా కేకులు కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించారన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.నూతన భవనాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమ కోసం పని చేస్తున్నామని అన్నారు. మహిళల కోసం ఉచిత బస్సు,వడ్డీలేని ఋణాలు ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శారద రామకృష్ణ, మార్కెట్ చైర్మన్ ప్రశాంత్, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, మండల నాయకులు కృష్ణవర్ధన్ రెడ్డి, సర్పంచ్‌పోతురాజురాములు,మహేష్, సత్యశీలారెడ్డి, వెంకటనారాయణ, అంజద్ అలీ, టీసి నాగన్న, గోపిస్వామి, వేమన్న, ఆవుల రాఘవేంద్ర ,సాయిబాబా,వాసిరెడ్డి, రాజిరెడ్డి, మాన్యకొండన్న పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కళాశాలలో అడ్మిషన్లు షురూ

◆సాంప్రదాయ కోర్స్ లతో పాటు ఉపాధి కోర్సు

◆దోస్త్ ద్వారా డిగ్రీ ఫస్ట్ ఇయర్‌లో అడ్మిషన్లు ప్రారంభం

◆దోస్త్ హెల్ప్‌లైన్ నెంబర్ : 94408 42201

◆కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి. రాజేంద్రప్రసాద్

మహబూబ్‌నగర్, మే 4, ప్రభాతవార్త: మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో 202627 విద్యాసంస్థరానికి అడ్మిషన్లు ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి. రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఎన్.ఈ.పి 2020లో భాగంగా వృత్తి విద్య సాధారణ విద్యను మిళితము చేయడంలో ఉన్నత విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు మన కళాశాలలో డిగ్రీ మూడేళ్ల చదువు విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చే విధంగా మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఉపాధినిచ్చే ఎంబెడెడ్ డిగ్రీ కోర్సులైన

1. బి.కాం ..(ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్)..
2. బి.ఎస్సీ ..(హెల్త్ కేర్ సైన్స్).. వంటి నైపుణ్య కోర్సులు ఉంటాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి. రాజేంద్రప్రసాద్ తెలుపుతూ ఈ కోర్సులను ప్రవేశపెట్టడంలో గల ముఖ్య ఉద్దేశ్యము డిగ్రీ చదువుకునే సమయంలోనే పరిశ్రమ అనుభవాన్ని అందించడంతోపాటు వారి ఉపాధి అవకాశాలను పెంపొందించడం ముఖ్య ఉద్దేశమని, రెండు సంవత్సరాలు కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి మూడవ సంవత్సరం ఇండస్ట్రీలో అప్రెండిషిప్ చేస్తూ స్టైఫండ్ పొందవచ్చు. మన కళాశాలలో నైపుణ్యాభివృద్ధి అవకాశాలు పెంచే విధంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కెరీర్ గైడెన్స్ సెల్ ద్వారా సివిల్ సర్వీస్ ఫౌండేషన్, బీసీ స్టడీ సర్కిల్ వారు ఉచిత కోచింగ్ ఇస్తున్నారని అలాగే హైదరాబాద్ నుండి నిష్ణాతులైన బోధన సిబ్బందితో బ్యాంకింగ్ సర్వీసెస్ లో దేశ్ పాండే ఫౌండేషన్ వారు స్థానిక శాసనసభ్యుల సహకారంతో ఫ్రీ కోచింగ్, జాబ్ మేళాలు నిర్వహించడం, ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్లు కలవు. కళాశాలలో అనుభవం, ఉన్నత విద్యావంతులైన అధ్యాపకులు అధునాతనమైన సైన్స్ ల్యాబ్స్ ,కంప్యూటర్ ల్యాబ్స్ ,డిజిటల్ లైబ్రరీ విశాలమైన క్రీడామైదానంకలదనిగుర్తు చేస్తూ విద్యార్థులందరూ మా కళాశాలలోని ఈ కోర్సులను దోస్త్ ద్వారా ఎంపిక చేసుకొని ఉపాధి అవకాశాలను పొందవచ్చని సూచించారు. వీటితోపాటు కళాశాలలో క్రింది ట్రెడిషనల్ కోర్సులు ఉన్నాయని, ఆసక్తి మేరకు కోర్సులను ఎంపిక చేసుకొని అడ్మిషన్ పొందాలన్నారు.

1. బి.ఎ.. (హిస్టరీ, మ్యాథమెటిక్స్, పొలిటికల్ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్స్ తెలుగు, ఇంగ్లీష్,ఉర్దూ మీడియం)
2. బి.కాం.. (కంప్యూటర్ అప్లికేషన్స్ ఇంగ్లీష్ మీడియం)
3. బి.ఎస్సి లైఫ్ సైన్సెస్..లో (బోటనీ,జువాలజీ, కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, బయోటెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్, అప్లైడ్ న్యూట్రిషన్ఇంగ్లీష్ అండ్ తెలుగు మీడియం)

..4.బి.ఎస్సీ ఫిజికల్ సైన్సెస్..లో (మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, స్టాటిస్టిక్స్, ఎకనామిక్స్, కంప్యూటర్ సైన్స్ ఇంగ్లీష్ మీడియం) ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం పద్ధతిలో గల ఈ 32 కోర్సులను అభ్యసించేందుకు ..దోస్త్ ద్వారా డిగ్రీ ప్రవేశాలను మూడు విడతలుగా చేపట్టనున్నారు. ఏప్రిల్ 15 నుంచి మే 7 వరకు తొలి విడత, రెండో విడత మే 15 నుంచి 25 వరకు, మూడవ విడత 31 నుంచి జూన్ 15 వరకు.. ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అదేవిధంగా కళాశాలలోనే ..దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ కలదు దీని ద్వారా విద్యార్థినిలు రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్స్, సీట్ అలాట్ మెంట్ చేసుకునే సదుపాయం కలదని ప్రిన్సిపాల్, దోస్త్ హెల్ప్‌లైన్ నెంబర్: +91 94408 42201 సంప్రదించాలని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్లు వేగవంతం చేయాలి

అర్హులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి

సమీక్షలో మహబూబ్‌నగర్ కలెక్టర్ కుష్బూ గుప్త

మహబూబ్‌నగర్ బ్యూరో, మే4, ప్రభాతవార్త: జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పురోగతిని వేగవంతం చేసి, మంజూరైన ప్రతి ఇల్లు వెంటనే గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. అలాగే భూభారతి పెండింగ్ దరఖాస్తులను కూడా త్వరితగతిన క్లియర్ చేయాలని స్పష్టం చేశారు.కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం అన్ని మండల తహసీల్దార్లు, ఎం.పి.డి.ఓలతో సమావేశం నిర్వహించి భూభారతి ఫైళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల్లో పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా మిడ్జిల్, రాజాపూర్, నవాబ్‌పేట్, బాలానగర్, మహబూబ్‌నగర్ అర్బన్ మండలాల్లో 100కు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తించి, వెంటనే క్లియర్ చేయాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్లపై ప్రత్యేక దృష్టి: ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ప్రతి మండలంలో పూర్తి అయిన ఇళ్లు, నిర్మాణంలో ఉన్నవి, చెల్లింపులకు పెండింగ్‌లో ఉన్న ఇళ్ల వివరాలను తెలుసుకున్నారు.మంజూరైన ఇళ్లను వెంటనే గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. పూర్తైన ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ బిల్లులను వెంటనేచెల్లించాలని అన్నారు. ఇందిర మ్మలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోనీసమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేయాలని అధికారులను కలెక్టర్ సూచించారు .దేవరకద్ర, గండీడ్, హన్వాడ, మహ బూబ్‌నగర్ రూరల్ మండలాల్లో ఇళ్ల పనులువెనుకబడి ఉన్నాయని పేర్కొంటూ, వేగవంతం చేయాలని ఆదేశించారు.ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కొరతను పరిష్కరించేందుకు హన్వాడ మండలంలో మూడు సాండ్ రీచ్‌లు ప్రారంభించినట్లు తెలిపారు. గుండ్యాల్, మునిమోక్షం, వేపూర్ సాండ్ రీచ్‌ల నుంచి ఆన్‌లైన్ ఇసుక కేటాయింపులు వెంటనే ప్రారంభించాలని తహసీల్దారును ఆదేశించారు."డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులపై ఆదేశాలు.. గ్రామాల్లో అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకేటాయింపుపై కూడా కలెక్టర్ సమీక్షించారు.భూత్‌పూర్, మూసాపేట్, చిన్నచింతకుంట, దేవరకద్ర, కౌకుంట్ల, జడ్చర్ల, మిడ్జిల్ మండలాల్లో నిర్మాణం పూర్తయిన అనేక ఇళ్లు ఇంకా కేటాయించకుండా ఉన్నాయని గుర్తించారు.అర్హుల జాబితా సిద్ధం చేసి, స్థానిక ఎమ్మెల్యేలతో సంప్రదించివెంటనే కేటాయించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, ఆర్డీఓ నవీన్, పీడీ హౌసింగ్ వెంకట ఉపేందర్‌రెడ్డి, ఎం.పి.డి.ఒలు, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

నెల రోజులైనా.. మక్కలు కొనరా..?

మార్కెట్లో రైతుల ఎదురుచూపులు.. పడిగాపులు..

జడ్చర్ల పత్తి మార్కెట్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

వెంటనే కొనుగోలు ప్రారంభించాలంటూ డిమాండ్

జడ్చర్ల, మే 4 ప్రభాతవార్త : రైతులు మార్కెట్కు మొక్కలు తీసుకొచ్చి నెల రోజులు దాటుతున్న కనీసం పట్టించుకోరా.. అంటూ అధికార యంత్రాంగం ప్రభుత్వం పై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఫైర్ అయ్యారు. జడ్చర్ల పత్తి మార్కెట్ లో ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మాజీమంత్రి, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు డా.సి.లక్ష్మారెడ్డి పరిశీలించారు. అక్కడున్న రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం కొనుగోలు చేయట్లేదని...నెలరోజులుగా పంటను కాపాడుకోలేక ఇబ్బంది పడుతున్నామని రైతులు మాజీ మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వానికి రైతులు పంట పండిస్తే కొనుగోలు చేయడం చేతకావట్లేదన్నారు. నెల రోజులుగా ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం లో చలనం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎక్కడ ఏ పంట వేశారో,ఎంత దిగబడి వస్తుందో లెక్కలు చూసి అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజా పాలనలో రైతులు ఘోస పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు,అధికారులు పట్టించుకోకుండా ఏం పని చేస్తున్నారో అర్థం కావట్లేదన్నారు.ఇప్పటికే రైతులు ధర్నా చేశారని..అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు దశలవారీగా ఎత్తేసే కుట్ర జరుగుతుందన్నారు.ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకొని రైతులు నష్టపోతున్నారనితెలిపారు.అధికారులతో మాట్లాడిన మాజీ మంత్రి, మొక్కజొన్న వెంటనే కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రెండు రోజుల్లో మొత్తం పంటను కొనాలని లేకపోతే రైతుల పక్షాన ఆందోళన చేస్తామన్నారు.



పశువుల అక్రమ రవాణా నిరోధానికి చర్యలు

●శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేదు

●జడ్చర్ల టౌన్ ఇన్స్‌పెక్టర్ కమలాకర్

జడ్చర్ల, మే 4 ప్రభాతవార్త : జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు జడ్చర్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్ తెలిపారు. ఈ మేరకు బజరంగ్ దళ్, గోసంరక్షణ సమితి, విహెచ్‌పి సభ్యులతో సమావేశం నిర్వహించి, పశువుల అక్రమ రవాణా నిరోధంపై చట్టపరమైన నిబంధనలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పశువులను అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. అలాగే గోసంరక్షణ పేరుతో ఎవరూ చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలను నమ్మకూడదని, శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో శాంతి భద్రతలు కాపాడుతూ, సామాజిక సామరస్యాన్ని పరిరక్షించడంలో పోలీస్ శాఖ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.

విహెచ్‌పి సభ్యులతో సమావేశంలో మాట్లాడుతున్న జడ్చర్ల టౌన్ ఇన్స్‌పెక్టర్ కమలాకర్

జడ్చర్లలో ఎంపి డికె అరుణ జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకుంటున్న బిజెపి నాయకులు

బిజెపి సంబరాలు

(మొదటి పేజీ తరువాయి)

ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, పి శ్రీనివాస్ రెడ్డి ,కిరణ్ కుమార్ రెడ్డి ,నాగిలి గారి రమేష్ కుమార్ ,కృష్ణ వర్ధన్ రెడ్డి ,బుచ్చిరెడ్డి, కార్పొరేటర్లు పిట్టల యాదయ్య, జ్యోతి, శ్రీలేఖ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితి రెడ్డి ,పెద్ద నరసింహులు,సంపత్ కుమార్, కే.సతీష్ కుమార్, నవీన్ కుమార్‌రెడ్డి,ఫరూక్,జాజం సుబ్రహ్మణ్యం ,విజయ్ కుమార్, శ్రీశైలం యాదవ్, దోమ లక్ష్మీనారాయణ, నారాయణరెడ్డి, వీరన్న, వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లలో: భారతీయ జనతా పార్టీ 3 రాష్ట్రాలు పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో ఘనవిజయం సాధించిన సందర్భంగా జడ్చర్ల పట్టణంలో బిజెపి నాయకులు గెలుపు సంబరాలు నిర్వహించారు. నాయకులు టపాసులు పేల్చి స్వీట్లు పంచారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం అలాగే జడ్చర్ల మున్సిపాలిటీ గెలుపు ఖాయం అని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ జన్మదినం సందర్భంగా పట్టణంలో బిజెపి నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.

తంగెళ్ళపల్లి ఘటనపై దళిత సంఘాల నాయకుల ఆగ్రహం

నవాబ్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

నిరసన తెలుపుతున్న దళిత బహుజన సంఘాల నాయకులు

నవాబ్‌పేట, మే 4 ప్రభాతవార్త: తంగెళ్ళపల్లి గ్రామంలో బేడ బుడగ జంగాల కుటుంబాలపై జరిగిన దాడిని నిరసిస్తూ మండల కేంద్రమైన నవాబ్‌పేటలో దళిత, బహుజన సంఘాల నాయకులు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం నవాబ్‌పేట పోలీస్ అధికారి ఎస్సైకి ఫిర్యాదు అందజేసి, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా దళిత సంఘాల నాయకులు తొలుత స్థానిక డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తంగెళ్ళపల్లి బాధితులకు న్యాయం జరగాలి,దళితులపై దాడులు ఆపాలి నిందితులను వెంటనే అరెస్టు చేయాలి అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళితులపై దాడులు రోజు రోజుకూ పెరుగుతున్నాయని, పోలీసులు నిందితులను తక్షణమే అరెస్టు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షులు కడమంచి సహదేవుడు, కోడిగంటి నర్సింహా, బీఎస్పీ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు దారా రామచెంద్రయ్య, బిఆర్ఎస్ నాయకులు పిడుగు సుధాకర్, బేడ బుడగజంగం నాయకులు బన్నీ,కళ్లెం శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

సింగిల్ విండో కార్యాలయంలో విధులకు హాజరైన చైర్మన్ లోడే రఘు

రేవల్లి, మే 4ప్రభాతవార్త: రేవల్లి మండలంగతంలో ఉన్న సింగల్ విండో చైర్మన్‌లను కొనసాగిస్తున్నట్టు కోర్టు ఉత్తర్వులు ఇవ్వడంతో సోమవారం విధులకు హాజరైనట్లు సింగిల్‌విండో చైర్మన్ రఘు యాదవ్ తెలిపారు. ఉమ్మడి గోపాల్‌పేట మండలంలో గల సింగిల్ విండో చైర్మన్ గా రేవల్లి మండలం నాగపూర్ గ్రామానికి చెందిన లోడే రఘు ఎన్నుకోబడ్డారు. ప్రస్తుతం వారే చైర్మన్ గా కొనసాగుతూ విధులకు హాజరయ్యారు.

బీజేపీ గెలుపు సంబరాలు

మదనాపురం, మే 4 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ జన్మదిన సందర్భంగా సోమవారం ఆ పార్టీ నాయకులు మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు వంగూరు రామకృష్ణ రెడ్డి అధ్యర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఓ వైపు జన్మదిన వేడుకలతో పాటు, మరోవైపు 3 వెస్ట్ బెంగాల్ , అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రల ప్రజల బీజేపీ గెలిపించినందుకు గెలుపు బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాధవ్‌రెడ్డి, మాజీ మండలఅధ్యక్షుడు కృష్ణ యాదవ్, కొండ వెంకటేష్, కృష్ణ, బిట్టి రాజశేఖర్,నితిన్ ,శ్రీను, వడ్డే రాజు, చంద్ర గౌడ్, భూరాన్, ఆంజనేయులు, విషయ, వెంకటేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్, మే 4 ప్రభాతవార్త : పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు ఘన విజయం సాధించి, ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నందుకు బాలానగర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ అరాచక పాలనకు ఈ విజయంతో తెర పడుతుందన్నారు.రాష్ట్రంలో హిందువులపై దాడులు జరుగుతున్న మమతా బెనరీ మౌనం వహించిందన్నారు. మమతా సర్కార్ ముస్లింలకు, బంగ్లాదేశ్ వలసదారులకు అనుకూలంగా వ్యవహరించినా, ఇకనుండి పశ్చిమబెంగాల్లో అసలైన ప్రజాస్వామ్య పాలన ప్రారంభమై, ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు సాటి శ్రీనివాస్, వంగూరి యాదయ్య, శ్రీనివాస్ నాయక్, భరత్ పాల్గొన్నారు.



సంబరాలలో బిజెపి నాయకులు